బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మంగళవారం ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు మేడ్చల్ మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. -మేడ్చల్, సెప్టెంబరు 10

మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జవహర్‌నగర్ నేతలు



ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జవహర్‌నగర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు

జవహర్‌నగర్, సెప్టెంబర్ 10: మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి జవహర్‌నగర్ నేతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ గులాబీదళం మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌కుమార్, బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిన్నొజు సుధాకర్‌చారి, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జవహర్‌నగర్, సెప్టెంబర్ 10: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జవహర్‌నగర్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ఆటాపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మేనేజర్ నగేష్, శ్రీనిఇతతతవాస్‌రెడ్డి, శ్రీదేవి, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేస్తాం..

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 10: ప్రతి వార్డులో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 16వ వార్డు నేతాజీ నగర్‌లో రూ. 10 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం చైర్మన్ ప్రారంభించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

కీసర, సెప్టెంబర్ 10: మండల పరిధి తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఉచితంగా మంగళవారం స్టేషనరీ,నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్. ఓడయ్య, ఆసోసియేట్ ప్రోఫేసర్ ఈవెంట్ కోఆర్డినేటర్లు డాక్టర్ రమేశ్, శ్రీకాంత్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో జీపీలు విలీనం

మేడ్చల్ మండలం రాయిలాపూర్ పంచాయతీ కార్యాలయాన్ని కమిషనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో పురపాలక సంఘంగా పేరు మార్చుతున్న సిబ్బంది

- ఆయా గ్రామ పంచాయతీల రికార్డులు స్వాధీనం
- వార్డు కార్యాలయాలుగా మారిన పంచాయతీలు
- విలీనంతో సమస్యల పరిష్కారం, సౌకర్యాల కల్పనపై సందేహాలు

మేడ్చల్, సెప్టెంబర్10: మున్సిపాలిటీల్లో పంచాయతీల విలీనమయ్యాయి. ఇక నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్న గ్రామాలు మున్సిపాలిటీలుగా మారిపోయాయి. విలీనంలో భాగంగా మంగళవారం రికార్డులు స్వాధీనం, వివరాల సేకరణ కార్యక్రమాన్ని కమిషనర్లు నిర్వహించారు. నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, కీసర గ్రామాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు విలీన ప్రక్రియ కొనసాగింది. కీసర, ఘట్‌కేసర్ మండలాలు పూర్తిగా నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీల్లో విలీనమయ్యాయి. శామీర్‌పేట మండలంలోని బాబాగూడ, శామీర్‌పేట, బొమ్మరాశిపేట గ్రామాల్లో తూంకుంట మున్సిపాలిటీలో విలీనం కాగా ఏడు గ్రామాలు మిగిలాయి. మేడ్చల్‌లో 17 పంచాయతీలు ఉండగా రాయిలాపూర్, పూడూరు గ్రామాల విలీనంతో 15 గ్రామాలు మిగిలాయి. మూడుచింతలపల్లి మండలం పూర్తిగా గ్రామీణ మండలంగా ఉంది.

కమిషనర్ల ఆధ్వర్యంలో...

ఆయా మున్సిపాలిటీల కమిషనర్ల ఆధ్వర్యంలో పంచాయతీల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.అలాగే పంచాయతీ పరిధిలోని ఉద్యోగులు, వేతనాలు, పెండింగ్ బిల్లులు తదితర వివరాలను సేకరించారు. మేడ్చల్‌లో కమిషనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారికంగా పూడూరు, రాయిలాపూర్ గ్రామాల్లో మేడ్చల్ మున్సిపాలిటీలో విలీనమైనందున ఆయా గ్రామాల ప్రజలు జనన, మరణధ్రువీకరణ పత్రాలు, గృహ నిర్మాణాల అనుమతి, నూతన ఇంటి నంబరు, మ్యూటేషన్, నీటి కనెక్షన్, పింఛన్ తదితర దరఖాస్తులు, ఇతరత్రా సేవలకు మున్సిపాలిటీని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ దీపికానర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. అలాగే కీసరం మండలంలోని బోగారం, కరీంగూడ, గోధుమకుంట, రాంపల్లి గ్రామాల రికార్డులను నాగారం కమిషనర్ రాజేంద్ర కుమార్, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, యాద్గారిపల్లి, నర్సంపల్లి, తిమ్మాయిపల్లి, కీసర గ్రామాల రికార్డులను కమిషనర్ దమ్మాయిగూడ కమిషనర్ నాగమణి ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ మండలంలోని ప్రతాపసింగారం, కొర్రెముల, కాచవాని సింగారం, చౌదరిగూడ, వెంకటాపూర్ గ్రామాలను పోచారం కమిషనర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో, ఔషాపూర్, అంకుషాపూర్,మాదారం,ఏదులాబాద్, మర్పల్లిగూడ గ్రామాలను ఘట్‌కేసర్ కమిషనర్ సాబేర్ అలీ విలీనం చేశారు.

శామీర్‌పేటలో అభిప్రాయ సేకరణ

తూంకుంట మున్సిపాలిటీలో విలీనం చేసిన శామీర్‌పేట, బొమ్మరాశిపేట, బాబాగూడల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయాన్ని తూంకుంట నుంచి శామీర్‌పేటకు మార్చాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పటి నుంచి శామీర్‌పేట మండల కేంద్రంగా ఉండగా, ఇక్కడ కార్యాలయం ఉంటేనే అనుకూలంగా ఉంటుందన్నారు. పార్కింగ్, కార్యాలయ విస్తరణకు అనుకూలంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. శామీర్‌పేటతో పాటు బొమ్మరాశిపేట, బాబాగూడ గ్రామాల ప్రజలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత సమస్యల పరిష్కారం, సౌకర్యాల కల్పన తదితర విషయాలపై సందేహాలను వ్యక్తం చేశారు.

మెరుగైన వసతుల కల్పనకు కృషి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 10: వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానికులతో కలిసి కాకతీయనగర్ మెయిన్‌రోడ్డును పరిశీలించారు.గత కొన్ని రోజులుగా రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి ఆమె వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రేపు కలెక్టరేట్‌లో జాబ్‌మేళా

మేడ్చల్ కలెక్టరేట్: నిరుద్యోగులకు ఈనెల 12న కలెక్టరేట్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లామా చదివి అర్హత, ఆసక్తి గల యువతీ, యువకులు WWW .NIC. GOV.IN పోర్టల్ రిజిస్టర్ చేసుకొని జాబ్‌మేళాకు హాజరు కావాలని, వివరాలకు ఫోన్ నంబర్ 98664 65024, 7386809422 సంప్రదించాలని సూచించారు.

ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేక టోపీలు

ఉప్పల్, సెప్టెంబర్ 10 : ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సిబ్బందికి రాచకొండ సీపీ ఆదేశాల మేరకు ప్రత్యేక టోపీలను మంగళ వారం అందజేశారు. ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో టోపీల ను అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సూర్యానాయక్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

డీసీఎం,ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం..



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న డీసీఎం-ఆటో కార్మికులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 10: డీసీఎం-ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో డీసీఎం-ఆటో కార్మికులు ఓల్డ్ సఫిల్‌గూడ వద్ద ఉన్న అడ్డా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ఓల్డ్ సఫిల్‌గూడ వద్ద ఉన్న అడ్డా వద్ద ట్రాఫిక్ సమస్యలు రాకుండా కార్మికులు చర్యలు తీసుకుంటున్నారని, వారికి ట్రాఫిక్ పోలీసులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్, నరేందర్, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారణమైన వ్యక్తికి మూడేండ్ల జైలు

మేడ్చల్, సెప్టెంబరు 10: ఒక వ్యక్తి బలవన్మరణానికి పాల్పడటానికి కారణమైన వ్యక్తికి మూడేండ్ల జైలు శిక్ష విధిస్తూ మేడ్చల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి తీర్పు చెప్పారు. ఏపీపీ కృష్ణమూర్తి కథనం ప్రకారం...కుత్బుల్లాపూర్ మండలం సురారం పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్న వెంకటేశ్ జనవరి 17, 2012 ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి మృతికి విజయ్ అనే వ్యక్తి కారణమని కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విజయ్, వెంకటేశ్‌కు డబ్బులు ఇప్పించడంలో మధ్యవర్తిగా ఉండటంతో పాటు అతడి పేరుతో రుణాలు తీసుకొని, ఇబ్బందులకు గురి చేసిన కారణంగా వెంకటేశ్ బలవన్మరణానికి పాల్పడినట్టు గుర్తిస్తూ కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. ఈ కేసు మంగళవారం తుది విచారణకు రావడంతో విజయ్ కారణంగానే వెంకటేశ్ ఆత్మహత్య చేసుకున్నట్టు నిర్ధారించి, మూడేండ్ల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

చాకలి ఐలమ్మ చిరస్మరణీయులు

- ఐలమ్మ విగ్రహాలు,చిత్రపటాల వద్ద ఘన నివాళి
- ఆమె సేవలను కొనియాడిన ఎమ్మెల్యేలు రాజశేఖర్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు
- పాల్గొన్న రజక సంఘాలు, అభిమానులు

బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

రామంతాపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 10: భూమికోసం భుక్తికోసం తెలంగాణలో వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ చిరస్మరణీయురాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు.

- **రామంతాపూర్:** చాకలి ఐలమ్మను తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరవరని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రామంతాపూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ధోభీఘాట్ వద్ద రజక సంఘం ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ నాయకులు సర్వబాబు యాదవ్, ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, సూరంశంకర్, చాంద్‌పాష, జహంగీర్, శంకర్, మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్,మనీశ్, రమేశ్,రామచాంద్రాచారి, సాలార్,మహేందర్,సాగర్,లక్ష్మిబాయి, మంజుల, లక్ష్మి, మారుతి, మున్న,ఆపిల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామంతాపూర్ జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షు లు బుర్రా మహేందర్ ముదిరాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోజగదీశ్,చంద్రం,పి. శంకర్, మల్లేశ్ యాదవ్,శంకర్,జి. సురేశ్.వి. సురేశ్ ఉన్నారు.
- **నేరేడ్‌మెట్:** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఇందిరా నెహ్రూనగర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.
- **కీసర:** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కీసరలో దాయ ర రోడ్డులో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజకులతో పాటు రాజకీయలకతీతంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సాయిలు, వెంకటేశ్, క్రిష్ణ, నర్సింహ, రమేశ్, సురేందర్, వెంకటేశ్, చంద్రయ్య, అశోక్, బాల్‌రాజ్, ఆర్. శ్రావన్‌కుమార్, జంగయ్యయాదవ్, మహేందర్‌యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.
- **జవహర్‌నగర్, సెప్టెంబర్ 10:** కార్పొరేషన్ బీజేఆర్‌నగర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతిని సందర్భంగా శ్రీరామ రజక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో నాగరాజు, రజక సంఘం నాయకులు కృష్ణ, వెంకటేష్, బలరాం, కనకరాజు, తిరుపతి, నాయకులు సతీష్‌గౌడ్, వినయ్‌కుమార్, భాస్కర్, శ్రీనివాస్, యాదగిరియాదవ్, బుజ్జి, ఉపేందర్, రాజుయాదవ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.
- **శామీర్‌పేట:** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీలోని సింగాయిపల్లిలో ఆమె విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రజక సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేశ్, మాజీ ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు శంకర్, మురళిగౌడ్, జాఫర్, జగన్, మల్లేశ్‌గౌడ్, కృష్ణ, నాగేశ్వర్‌రావు, సురేశ్, శ్రీనివాస్, రాఘవేందర్, శివన్న, శశి, తదితరులు పాల్గొన్నారు.
- **కాప్రా:** కాప్రాసర్కిల్ ఈసీఐఎల్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, హెచ్‌బికాలనీ కార్పొరేటర్ జే.ప్రభుదాస్ ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, బాలరాజు, మహిపాల్‌రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అశోక్, రజకసంఘం నాయకులు, పాల్గొన్నారు.
- **మేడ్చల్ రూరల్ :** మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో రజక సంఘం నేతలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- **మేడ్చల్:**పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ గౌడ్, సత్యనారాయణ, సుదర్శన్ రెడ్డి, సంతోష్, శంకర్, వెంకటేశ్, రాజశేఖర్ రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని 11వ వార్డులో లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. రజక సంఘం నాయకుడు పంజగారి ఆంజనేయులు, నర్సింలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** చిలుకానగర్ డివిజన్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, నాయకులుకొండల్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్, రామాంజనేయులు, శ్యామ్, రాజు, సాయికిరణ్, రాకేష్, శ్రీను, శేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 10: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈనెల27న రవీంద్రభారతిలో జరుగనున్న దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షుడు బండారి రాజు, గ్రేటర్ కార్య దర్శి మీసాల ఎల్లేష్, శ్రీశైలం, హహారాయుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

శామీర్‌పేట, సెప్టెంబరు 10: వ్యక్తి అదృశ్యమైన ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మూడుచింతపల్లి మండలంలో నాగారాజు వెల్డింగ్ దుకాణం నిర్వహిస్తూ తన భార్య రేణుకతో కలిసి ఉంటున్నాడు. రూ.6 లక్షలు అప్పు చేసి దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయంలో ఇరువురి మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి. నాగరాజు మద్యం తాగి భార్యతో గొడవ పడేవాడు. భర్త వైఖరిపై రేణుక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడంతో రాజీ చేసుకున్నారు. గతనెల 24న నాగరాజు ఉదయం ఇంటి నుంచి బయల్దేరి ఇప్పటి వరకు తిరిగి ఇంటికి రాలేదు. మొబైల్ ఫోన్ ఆఫ్ చేసి ఉంది. ఎక్కడా అతడి సమాచారం లభించలేదు. దీంతో రేణుక శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General Public that my client Sri Kasarla Vishnu Vardhan Reddy, S/o. Late Laxma Reddy, R/o. Flat No. 403, JSR-ARCAtrium, NCLColony, Pet-Basheerabad, Medchal-Malkajgiri District-500 067 is joint owner and possessor of the land in Sy.No. 459, total admeasuring Acrs. 12-25 guntas, Situated at Turkapally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, having succeeded from his Father Late Laxma Reddy along with his Brothers K.Rajeshwar Reddy and K.Goverdhan Reddy and the said property is not partitioned among the sons of Late Laxma Reddy and still it is joint property, but after demise of Late Laxma Reddy the property was mutated in the name of my client and his Brothers, now suppressing the facts that the said property is not partitioned into metes and bounds are trying to alienate the above land without consent to my client in order to put irreparable loss and injury.

Therefore, it is cautioned to General Public at large that not to deal with either K.Rajeshwar Reddy nor K.Goverdhan Reddy in respect of above said property and if any person or persons proceeds for which my client shall not held liable or responsible and for which they will be held sole responsible for all costs and consequences thereof.

Sd/- C. HANUMANTH REDDY, Advocate
Flat No. 105, Shree Venkata Sai Estate, Beside Police station, Medchal Village, Mandal & District, **Cell: 98480 89670.**

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **Sri. MALIPEDDU SREENIVASULU, S/o.** LATE MALIPEDDU VENKATA SUBBAIAH, R/o. House No. 1-2-37/3, A.S. Raju Nagar, Behind Kolan Raghava Reddy Function Hall, Hyder Nagar, Kukatpally, Hyderabad, Telangana State. Has entered into agreement of Sale with 1.**Sri. VEMULA KESHAVANADHAM GOUD,** S/o. LATE V. POCHAIAH, **2. Sri. NANAVATH JITHENDER,** S/o. LATE NANAVATH HARI CHAND, **3. Smt. PAPAGARI SRI LATHA,** W/o. Sri. P. RAJI REDDY, D/o. T. SATHI REDDY,. (Vendors/ POA holder) for purchase of all that the Open Plot No. 75 Eastern Part, 75 Western Part, 74 Eastern Part, 78 Eastern Part, 78 Western Part and 79 Eastern Part, admeasuring 611 Square Yards or 510.79 Square Meters, in Survey Nos. 18 and 19, Situated at Annojiguda Village, Pocharam Municipality, Ghatkesar Mandal, Medchal- Malkajgiri District, and bounded by: **North :** 25' WIDE ROAD, **South :** 25' Wide Road , **East :** Plot Nos. 76 And 77. **West :** PLOT NOS. 79 Western Part 74 Western Part. for a valuable sale consideration.

In case any person or persons have any right or interest in the above property or have any objection for sale of the above said property shall lodge their protest to the undersigned within 10 days from the date of publication of this notice, with all relevant documents in support of their claim failing which my client will complete the sale transaction and no claim shall be entertained thereafter. This is for the information of general public.

JAKKULA UMAMAHESWARA RAO
ADVOCATE
Saipriya Nagar, Medipalli Mandal, Parvathapur (V), Medchal- Malkajgiri - 500098.
Date:10-09-2024 Cell : 9030000804

నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు

- చెరువులు, ఘాట్లను పరిశీలించి కలెక్టర్
- సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని సూచన

వినాయక నిమజ్జనంలో భాగంగా మేడ్చల్ పెద్ద చెరువులను పరిశీలించిన అనంతరం అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, సెప్టెంబరు 10: ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు. మంగళవారం ఆయన శామీర్‌పేట పెద్ద చెరువు, గుండ్లపోచంపల్లి సుతారిగూడ, మేడ్చల్ పెద్ద చెరువుల వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. చెరువులో లోతు, క్రేన్ల ఏర్పాటు తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో భాగంగా చెరువులు, నిమజ్జన ఘాట్‌లను పరిశీలించామన్నారు. ప్రతి చెరువు దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి కమిషనర్‌లు నాగిరెడ్డి, స్వామి, వెంకటగోపాల్, మేడ్చల్ తహసీల్దారు సునీల్, ఇరిగేషన్ ఈఈ సునీత, ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐలు సత్యనారాయణ, శ్రీనాథ్, ఎంపీడీవోలు వసంత లక్ష్మి, మమతాబాయి, పోలీసు, ట్రాఫిక్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

మేడ్చల్ కలెక్టరేట్: భక్తులు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు ఉండాలని మల్కాజిగిరి డీసీపీ పద్మజా సూచించారు. దమ్మాయిగూడ నాసిక్ చెరువును మంగళవారం అధికారులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువు చుట్టూ నిఘా ఉండాలని, 24 గంటలు అన్ని శాఖల వారు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో